# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్**

**మెదక్ అర్బన్, డిసెంబర్1 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ అధ్యక్షతన గురువారం పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలన్నారు. టీఆర్ఎస్ ప్రభు త్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్, పట్టణ ఇంచార్జి తాలపల్లి రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్కి నాగరాజు, ఓబీసీ మార్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్కవారి శివ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# అయుత చండీ యాగంలో కలెక్టర్ దంపతుల పూజలు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ సమీపంలో గత 11 రోజులుగా శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామిజీ ప్రత్యేక పర్యవేక్షణలో జరుగుతున్న శ్రీకృష్ణ కాలచక్రం, అయుత చండీ, అతి రుద్రయాగంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



చండీ యాగంలో పూజలు చేస్తున్న కలెక్టర్ దంపతులు



ఎయిడ్స్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న చందు నాయక్

## లైంగిక అంశాలపై జాగ్రత్తలు తీసుకుంటే హెచ్ఐవీ నుంచి తప్పించుకోవచ్చు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్**

**మెదక్ అర్బన్, డిసెంబర్1 ప్రభాతవార్త:** లైంగిక అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ వ్యాధికి కారణమైన హ్యూమన్ ఇమ్యునో డిఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవీ) నుండి తప్పించుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నుండి రాందాస్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన ఎయిడ్స్ ర్యాలీని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో విజయనిర్మలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించడం మన చేతుల్లోనే ఉందని, సురక్షితమైన లైంగిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ బారిన పడకుండా ఉంటామన్నారు. ఎయిడ్స్‌కు ఇప్పటికీ సరైన మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. అనుకోకుండా హెచ్ఐవీ బారిన పడిన వారు అధైర్యపడకుండా డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడుతూ ఎప్పటిలాగే జీవించవచ్చని అన్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో ధైర్యం నింపడానికి మద్దతు ఇచ్చేందుకు, ఎయిడ్స్‌తో సంబంధిత వ్యాధులతో మరణించినా వారిని స్మరించుకుంటూ ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించడానికి ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఐక్యమత్యం, బాధ్యత థీమ్‌తో ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని చందు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, మణికంఠ, డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు గణపతి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో నీతన్యసిరికి బంగారు పతకం



నీతన్యసిరిని అభినందిస్తున్న రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్1 ప్రభాతవార్త:** అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన నీతన్యసిరిని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ నగేష్ మాస్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రెండవ అంతర్జాతీయ కరాటే పోటీల్లో నితన్యసిరికి బంగారు పతకం వచ్చింది. నీతన్యసిరి కానిస్టేబుల్ కృష్ణ కూతురని, గత ఐదు సంవత్సరాలుగా కరాటే మాస్టర్స్ నగేష్, దినకర్‌ల వద్ద శిక్షణ పొందుతుందని తెలిపారు. బంగారు పతకం సాధించిన నీతన్యసిరిని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన ఛాంబర్‌లో అభినందించారన్నారు. నీతన్యసిరిని అభినందిస్తూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ జీవితంలో ఇలాంటి మరెన్నో విజయాలు అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని నీతన్యసిరి తల్లిదండ్రులు, కరాటే మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు నూతన నిజాంపేట మండలం ప్రారంభోత్సవం

**నారాయణఖేడ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటు కానున్న నిజాంపేట మండలాన్ని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరిష్‌రావు చేతుల మీదుగా ఈ నెల 3వ తేదిన ప్రారంభోత్సవం చేయనున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారంనాడు నిజాంపేటలోని రైతు వేదిక క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలతో సమీక్షా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, కల్హేర్ జడ్పీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, నారాయణఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్‌చారి, నాగధర్ మాజీ సర్పంచ్ వెంకటేశం సేట్, నవాబ్ పటేల్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో నిర్వహించిన బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. గతంలో గెలుపొందిన ఎమ్మెల్యేలు దుబ్బాక నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తన స్వంత నిధులతో ఎల్కల్ గ్రామం నుంచి వీరారెడ్డిపల్లి వరకు రోడ్డు వేయిస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. నేను పార్టీ మారతానని వివిధ పార్టీల నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ మానసిక అనందం పొందుతున్నారని పేర్కొన్నారు.అలాంటి మాటలు కార్యకర్తలు నమ్మొద్దని..పార్టీ మారే ప్రసక్తి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గం నుంచే బిజెపి పక్షన ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తెలిపారు. ఎంపిటిసి వెంకటయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మాదాసు వెంకటగౌడ్, నాయకు లు రాజగౌడ్, మంకిడి స్వామి, నీల స్వామి, రామచంద్రం, భాస్కర్‌రెడ్డి, హరి కృష్ణ, తిరుపతిరెడ్డి, సత్యం, నర్సింలు, కృష్ణ, నరేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు

## ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బాల మేధావుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడానికి వైజ్ఞానికి ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల అవరణ డాక్టర్ అబ్దుల్ కలాం ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన 50 రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక-ఇన్ స్పైర్ ప్రదర్శన 2022 సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కొత్త పరికరాలను కనుగోని భవిష్యత్ తరా లకు అందించాల్సిన బాధ్యత బాల మేధావులపై ఎంతైనా ఉందన్నారు. పిల్లలపైనే సమాజ, కుటుంబ అభివృద్ధి అధారపడి ఉంటుందన్నారు. అత్మవిశ్వాసంతో కష్టప డి చదివి ఉన్నతస్థానాలకు చేరుకొని కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. కుటుంబానికి మార్గదర్శకులు పిల్లలేనని తెలిపారు. సైన్స్ ద్వారా సామాన్యు కూడా చక్కటి ఫలితాలను అందుకోవాలన్నారు. సైన్స్ ద్వారా చేసే ప్రయోగాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదన్నారు. డాక్టర్ బి.అర్.అంబేర్కర్ చదువుకు పేదరికం అడ్డు రాలేదని ఉన్నత చదువులు చదివి ప్రపంచానికే మహాత్ముడిగా ఎదిగాడన్నారు. కసి ఉంటే సమాజంలో తప్పకుండా గొప్పవారు అవుతారని తెలిపారు. రాష్ట్ర అర్థిఖ, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేటను విద్య హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ మాట్లాడుతూ మానవ జీవితానికి సైన్స్‌కు ఎంతో అనుబంధం ఉంటుందన్నారు. కాలం, బాల్యం తిరిగి రాదని ఒక గోల్ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. అబ్దుల్ కలాం జీవితాన్ని అదర్శంగా తీసుకోవాలన్నారు. పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యత, సృజాన్మాతకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు మేలు చేస్తాయన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక కృషితో జిల్లా అన్ని రంగాల్లో ముందుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందాన్నరు. డీ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం, విద్యాధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, యాదవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుదాస్, నర్సింహ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీదేవి, భగతయ్య, రామస్వామి, అదరాసుపల్లి శశిధర్ శర్మ, పంతం వెంకటరాజం, రాజిరెడ్డి, సురేష్, శంకర్ నాయక్, అస లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రఘోత్తంరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి.



వైజ్ఞానిక ప్రదర్శన సమావేశంలో మాట్లాడుతున్నన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముదిరాజ్‌ల పాత్ర కీలకం



పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



మర్కుక్‌లో కానిస్టేబుల్ కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పోలీసు కిష్టయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్థంతి సందర్భంగా గురువారం ప్రజ్ఞాపూర్‌లోని ఎసిపి కార్యాలయం ఎదురుగా 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అక్కారం సత్తయ్యలు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్ర సాకారం అయ్యిందని, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణత్యాగం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్‌ల పాత్ర ఉందని, పోలీస్ కిష్టన్నకు తెలంగాణ ప్రజలు ఏమి ఇచ్చినా తక్కువేనని ఎన్నడూ రుణం తీర్చుకోమన్నారు. అమరుడైన పోలీస్ కిష్టన్న విగ్రహం ప్రజ్ఞాపూర్ కూడలి వద్ద ఆవిష్కరణ చేస్తామని తెలిపారు.ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, శ్రీరాం మల్లేశం, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కాటు కళ్యాణ్, కదుల్ల ఎల్లేష్, బెదరమైన కుమార్, కృష్ణ, బలరాం, మల్లేష్, కొట్టాల శ్రీనివాస్, గుంటుకు రాజు, శ్రీను, 3వ వార్డు టిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు.

### కిష్టయ్యముదిరాజ్ త్యాగం మరువలేనిది

**మర్కుక్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్యముదిరాజ్ త్యాగం మరువలేనిదని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరిముదిరాజ్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన కిష్టయ్యముదిరాజ్ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్యముదిరాజ్ జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. మండల ముదిరాజ్ నాయకులు పిట్ల సత్యనారాయణ, పొలిట్ బ్యూరో సభ్యుడు డాక్టర్ సత్యనారాయణ, ఉమ్మ డి మెదక్ జిల్లా ప్రధాన కార్య దర్శి బిక్షపతి, నాయకులు కుమార్, ఆంజనే యులు, మండల యూత్ అధ్యక్ష డు భాస్కర్, శ్రీను, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

### అమరుల త్యాగలతోనే తెలంగాణ

**తొగుట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలను మరువలేమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్థింతి సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్తయ్యతో కలిసి అయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రస్తుత సిఎం అప్పటి ఉద్యమ నేత కెసిఆర్‌ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించడంతో కానిస్టేబుల్ కిష్టయ్య తీవ్ర అవేదనకు లోనయ్యాడని తెలిపారు.ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు వెల్పుల స్వామి, పాగాల కొండ ల్‌రెడ్డి, బొడ్డు నర్సింలు, ముదిరాజ్ సంఘం నాయకులు, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్, నగేష్, బాలమల్లు, బాలరాజు, మహేష్,పాత్కుల వెంకటేశం, శ్రీశైలం, మంగ నర్సింలు, సంతోష్ పాల్గొన్నారు.

### చిన్నకోడూరులో..

**చిన్నకోడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** చిన్నకోడూరు మండల కేంద్రంలో పోలీసు కిష్టయ్య 13వ వర్ధంతిని ముదిరాజ్ మహాసభ అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మత్స్యకారుల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మేడికాయల వెంకటేషం, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పోలీసు కిష్టయ్య ప్రాణత్యాగ ఫలితమేనని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో చౌడారం సర్పంచ్ బాలయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు నారాయణ, కోరమేన సుధాకర్, చెరుకు శ్రీకాంత్, ఇట్టబోయిన శేఖర్, దయ్యాల నాగరాజు, నిమ్మల బన్నీ, చంద్లాపూర్ శ్రీకాంత్, రెడ్డమేన నాగరాజు, దేశెట్టి స్వామి, గంట శ్రీనివాస్, పడిగె లింగం పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీచేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** ప్రభుత్వం నుంచి అనుమ తులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిద్దిపేట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో గురువారం పలు ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా శ్రీ సాయి డయాగ్నోస్టిక్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీ చేయడంతో ఈ సెంటర్‌కు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని తెలియగా రూ.25వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని, ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్న ఆసుపత్రులలోకే ప్రజలు వెళ్ళాలని సూచించారు. సిహెచ్ఓ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకునికి జరిమానా పత్రం అందజేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీధర్

## మెప్మా మహిళా సంఘాల అవినీతి తంతుపై విజిలెన్స్‌చే సమగ్ర విచారణ చేపట్టాలి

**-భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ**

**హుస్నాబాద్,డిసెంబరు1,ప్రభాతవార్త :** పట్టణ పేదరిక నిర్మూలన పేరుతో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి చైతన్యపరచాల్సిన హుస్నాబాద్ పట్టణంలోని మహిళా సంఘాల గ్రూపుల వ్యవహారాలపై విజిలెన్స్‌చే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ డిమాండ్ చేశారు.గురువారం నాడు హుస్నాబాద్ మెప్మా అవినీతి వ్యవహారం పట్టణంలోని గ్రామీణబ్యాంకులో రుణం తీసుకుని ఎగనామం పెట్టేలా ఇదే సభ్యులతో వేరే గ్రూప్ సంఘాన్ని రూపొందించుకుని ఇతర బ్యాంకులో రుణం పొందిన విషయంపై గూడ పద్మ భగ్గున్నారు.మహిళా సంఘాల పేరిట మెప్మా ప్రతినిధులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బ్యాంకులను మోసం చేసే ప్రయత్నాలకు చరమగీతం పాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హుస్నాబాద్ పట్టణంలోని మెప్మా ఇక్కడి మహిళా సంఘాల పేరుతో బ్యాంకులకు ఎగనామం పెట్టే పరిస్థితి చూస్తుంటే దేశంలోని బ్యాంకులను ముంచి మోసం చేసి ఇతర దేశాలకు పతాయనం చిత్తగించిన విజయ్‌మాల్య, నీరవ్‌మోదీలను గుర్తు చేసేలా ఉందని చమత్కరించారు.హుస్నాబాద్ మెప్మాలో జరిగిన అవినీతి అంశంపై జిల్లా కలెక్టర్ ప్రధానంగా ధృష్టి కేంద్రీకరించి జిల్లా ప్రాజెక్టుడైరెక్టర్, రాష్ట్ర డైరెక్టర్‌లు హుస్నాబాద్ మెప్మా మహిళాసంఘాల రికార్డులను వెంటనే స్వాధీనం చేసుకుని ఎలాంటి మార్పులు చేర్పులు చేసే అవకాశం లేకుండా చూడాల్సిన అవసరం ఉందని గూడ పద్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పట్టణ ప్రగతి,పేదరిక నిర్మూలన అంశంలో మహిళలను చైతన్యం చేయాల్సిన మెప్మా రిసోర్స్‌పర్సన్‌లు పరకాల పద్మ,స్వర్ణలత, మెప్మ కోఆర్డినేటర్ రాజులు ఈ వైపుగా చేయకుండా మహిళా సంఘాలను తమ గుప్పిట్లో పెట్టుకుని తమ ఆగు కోసం చేయడం ఎంటో అన్న విషయం సమగ్ర విచారణ చేపట్టి మహిళా సంఘాల ఆర్థిక పురోభివృద్ధికి దోహదం చేసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని గూడ పద్మ అంటున్నారు.



సమీక్ష సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** జిల్లా డబుల్ బెడ్ రూ మ్ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెండు పడకగదుల ఇండ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. సైట్ వారీగా ఇళ్ల పురోగతిని, జాప్యానికి గల కారణాలను ఏ ఏ దశలలో ఉన్నవి, ఎప్పటి వరకు పూర్తి చేసి ఇస్తారు, తదితర విషయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కెలక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఇండ్లను త్వరిత గతిన పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాల్సి ఉందన్నారు. నిర్మాణాలు పూర్తియిన ఇండ్లన్నింటికి ఇంఫ్రా పనులు పూర్తిచేసి డిసెంబర్ నెలఖారులోగా, మిగిలినవి జనవరి మొదటి వారం లోగా అందజేయాలన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. అక్టోబర్ వరకు సమర్పించిన బిల్లుల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. తదుపరి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులు జరిగేలా చేస్తామని తెలిపారు. ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలో వేగవంతంగా నాణ్యతతో పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అధికారులు ఇళ్ల నిర్మాణాల పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లచే త్వరిత గతిన పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, పంచాయతీరాజ్ ఈఈ జగదీశ్వర్, పబ్లిక్ హెల్త్ ఈఈ వీర ప్రతాప్, ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఆయా శాఖల డీఈలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

**మర్కుక్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రమైన మర్కుక్‌లో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. సిఐటియు రాష్ట్ర మహాసభలు సిద్దిపేట పట్టణంలో ఈనెల 21, 23 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలకు సిఐటియు నాయకులు హాజరుకావాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకి పర్యటనకు వస్తున్నారన్న పేరుతో 30 రోజులు పని చేయిస్తూ కనీసం పండుగలకు సెలవు ఇవ్వకుండా, మంచి చెడులకు బంధువుల ఇళ్ళకు వెళ్ళకుండా కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా పారిశుధ్యంలో అద్దంలా కనిపించేవిధంగా కృషి చేస్తున్న కార్మికులను ఎందుకు పట్టించుకోవడంలేదని, దళితులే పారిశుధ్యంలో పనిచేస్తున్నారని, వీరిపట్ల చిన్నచూపు తగదని తప్పు బట్టారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సిఐటియు జిల్లా నాయకులు


ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానించిన కౌన్సిలర్లు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** మెదక్-దాయర రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి గురువారం మున్సిపల్ కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఆమెకు మిఠాయిలు తినిపించి, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అవారి శేఖర్, వసంత్‌రాజ్, జయరాజ్, నాయకులు రాగి అశోక్, సాయిరాం, శివరామకృష్ణ, కొండ శ్రీనివాస్, శంకర్, ఉమర్, జుబేర్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## కిష్టాపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఇవో


విద్యార్థి విజయ్‌కుమార్‌ను మెమెంటోతోసత్కరిస్తున్న ఎంఇవో నీలకంఠం

**కొల్చారం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ఇన్‌స్పైర్ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమ బహుమతి పొందిన కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి ఎం.విజయ్‌కుమార్‌ను మండల విద్యాధికారి నీలకంఠం అభినందించారు. గురువారం కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన నీలకంఠం ఎఫ్ఎల్ఎన్ పరిశీలనతోపాటు ప్రధానోపాధ్యాయులు, సిబ్బందిని అభినందిస్తూ ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలోనూ ఎన్నికై జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

**పాఠశాలల్లో పనులను పరిశీలించిన ఎంఇవో...**

**కొల్చారం, డిసెంబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను గురువారం మండల విద్యాధికారి నీలకంఠం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యుత్, త్రాగునీరు పనులను ఎస్ఎంసీ చైర్మన్ యాదగిరి, ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.

## మున్సిపల్ భవన నిర్మాణానికి స్థల స్వాధీన పత్రం అందజేత


మున్సిపల్ కమిషనర్‌కు స్థల స్వాధీనపత్రాన్ని అందిస్తున్న తహసీల్దార్

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపల్ నూతన భవననిర్మాణానికి గాను స్థలం కేటాయిస్తూ గురువారం నాడు స్థానిక తహశీల్దార్ మన్నన్ మున్సిపల్ కమీషనర్ యాదగిరికి స్థల స్వాధీనపత్రాన్ని అందజేశారు. పట్టణంలోని మెదక్ రోడ్డులో గల సర్వే నంబర్ 1242లో 24 గుంటల భూమిని నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి కేటాయించారు. అందుకు సంబంధించిన స్థల స్వాధీన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేయాలి

**జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**


మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

**నిజాంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి రాజశేఖర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాల కోసం సంక్షేమ పథకాలను కేటాయించిందని, రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పసల్ బీమా పథకాన్ని అమలు చేయడం లేదని, కరోనా కష్టకాలంలో మూడు డోసులు కలిగిన ఉచిత వ్యాక్సిన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలకు ఉచితంగా అందజేశారని అన్నారు. బిజెపి సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి వచ్చే ఎన్నికలలో అధికారంలోకి రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, తీగల శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు నరేష్ మహంకాలి, అవధూత మురళి, ఉపాధ్యక్షులు కల్లోచుగారి రాజిరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి : ఏవో

**నిజాంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ పథకంలో బాగంగా సంవత్సరానికి రూ. 6 వేల పొందుతున్న రైతులందరూ ఈకేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం నాడు ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పీఎం కిసాన్ పథకానికి 5883 మంది రైతులు అర్హులుగా ఉన్నారని, దానిలో 4658 మంది రైతులు ఇప్పటివరకు ఈకేవైసీ చేసుకోగా మిగిలిన 1225 మంది రైతులు కూడా తప్పనిసరిగా చేసుకోవాలని, తద్వారానే రైతులు నగదు పొందగలుగుతారని తెలిపారు. ఈకేవైసీ రైతులు సులభంగా చేసుకోవచ్చునని, ఆధార్‌కి మొబైల్ లింక్‌లేని వాళ్లు దగ్గరలోని మీసేవా లేదా సీఎస్‌సీ కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మెన్ తమ్మన్నగారి మధుసూదన్‌రెడ్డి, రైతుబంధు కో ఆర్డినేటర్ రామచంద్రారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, కావేరి, గణేష్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థుల శిక్షణ కోసం గ్రౌండ్ ఏర్పాటు

**నిజాంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో పోలీస్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈవెంట్స్ ప్రాక్టీస్ కోసం మైదానాన్ని సిద్ధం చేశారు. గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింలును అభ్యర్థులు మైదానం చదును నిమిత్తం అడిగిన వెంటనే గురువారం రోజున ట్రాక్టర్‌తో చదును చేయించి మైదానాన్ని సిద్ధం చేశారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే సిద్ధ చేయించినందుకు గాను అభ్యర్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


పాపన్నపేటలో అమరుడు పోలీసు కిష్టయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం


రామాయంపేటలో కానిస్టేబుల్ కిష్టయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

# అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళి

**పాపన్నపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న మొదటి ఉద్యమకారుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ సేవలు మరువలేనివని మెదక్ జిల్లా ముదిరాజన సంఘం అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం కిష్టయ్య 13వ వర్ధంతిని పాపన్నపేటలోని సుభాస్ చంద్రబోస్ విగ్రహం చావిడి వద్ద అశ్రునయనాలతో జరుపుకున్నారు. పోలీసు కిష్టయ్య చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనకోసం ఉద్యమాల్లో ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరులను సిఎం కెసిఆర్ మరచిపోయాని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య, ఉపాధ్యక్షులు బుడిమే సత్యనారాయణ, పాపన్నపేట పట్టణ అధ్యక్షులు బుడల మాణయ్య ముదిరాజ్, సంఘం నాయకులు చింతకుంట చంద్రయ్య, కొరబోయిన నర్సింలు, జొన్న గోపాల్, పోల్కంపేట రవీందర్, హనుమంతు, నామాపూర్ సర్పంచ్ అంజయ్య, ముద్దాపురం ఆంజనేయులు, తోట్ల భూమేష్, టి సాయిలు, విఠల్ పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో మొదటి అమరుడుగా నిలిచిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతిసభను రామాయంపేటలోని పూలే విగ్రహాల వద్ద నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని, టీఆర్ఎస్ నాయకుడు ఉమామహేశ్వర్‌లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో తెలంగాణ వచ్చుడో లేక కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకు రావడంతో ఉత్తేజితుడై అన్ని విధాలుగా జీవితంలో నిలదొక్కుకున్నప్పటికీ, విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ అభివృద్ధి పథంలో ముందంజలోకి వెళుతుందని గ్రహించిన పోలీస్ కిష్టయ్య వాటర్‌ట్యాంక్ ఎక్కి తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మబలిదానం చేసుకున్న మొదటి వ్యక్తిగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో చిరస్థాయిలో నిలిపోయాడని అన్నారు.

ఈ కార్య క్రమంలో దయానందరెడ్డి, గుడాల దిలీప్‌కుమార్, రేవెళ్లి వినయ్‌సాగర్, అల్లాడి వెంకటేశ్, దండు శివశంకర్, అబ్రమైన గంగా రాములు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, డిసెంబర్1 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం అమరవీరుడు పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతిని నిర్వహించారు. నాయకులు స్వామి ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు అయ్యాడని, ఆ మహోనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేయాలి

**జడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య**

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చెయ్యాలని ఆ పార్టీ నాయకుడు, ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ బాలయ్య సూచించారు. గురువారం రామాయంపేట పట్టణంలో నిర్వహించిన మండల, పట్టణ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సంక్షేమపథకాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ చేపట్టబోయే తదుపరి కార్యచరణ, సమస్యల గురించి స్థానిక


మాట్లాడుతున్న బాలయ్య

నాయకులతో, కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, నవీన్, పట్టణ కార్యదర్శి నరేందర్, ఎస్‌సి మోర్చా నాయకుడు బాలరాజ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సంగయ్య, ఒబిసి మోర్చా యాదగిరి, ఎస్‌టీ మోర్చా శివులు, మైనార్టి మోర్చా జహీర్, ఉపాధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, దయానందరెడ్డి, శ్యాములు, మహేష్, అల్లాడి రమేష్, సీనియర్ నాయకుడు శ్రీరాం ముత్తయ్య, శంకర్, శ్రీనివాస్, రమేష్, ఎల్లం, రంగయ్య, సత్తయ్య, ఆయా గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ పేలుళ్లతో కూరుకుపోతున్న బోర్లు

**లబోదిబోమంటున్న రైతులు**

**నర్సాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** కాళేశ్వరం కాలువ ఏర్పాట్లలో బాగంగా బండరాళ్లు తొలిగింపు కోసం చెపడుతున్న పేలుళ్ళతో కాలువ ఇరు వైపుల ఉన్న వ్యవసాయ బోర్‌లు మట్టితో కూరుకుపోతున్నాయని మండలంలోని కాజీపేట్, మంతూర్, రెడ్డిపల్లి, తుజాల్‌పూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాజీపేటకు చెందిన కొంతమంది రైతులు యాసంగి పంట సాగుకోసం తమ బోర్‌మోటార్లను మరమ్మత్తు చేసుకునేందుకు మోటార్లు పైకి తీసే ప్రయత్నం చేయగా అవి మట్టిలో కూరుకుపోయి ఉన్నాయి. దీంతో యంత్రాలు తీసుకువచ్చిబోర్ మోటార్లను పైకి తీసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలువ కోసం పేలుళ్ళు జరుపడంతో తమ బోర్ బావులు మట్టితో కూరుకుపోయాయయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా కాలువ నిర్మాణం కోసం తాము సగం వరకు భూములు కోల్పోయాయని మిగిలి ఉన్న కాస్తా భూముల్లో తాము వ్యవసాయం చేసుకునేందుకు బోర్ బావులతో వ్యవసాయం సాగిస్తుంటే బోర్‌బావులు కూడ మట్టితో కూరుకుపోయాయని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ఉన్నాతాదికారులు స్పందించి న్యాయం చేయాలంటూ ఆయాగ్రామాల రైతులు కోరతున్నారు.

## నవంబర్ నెల ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు అందించాలి

**దుబ్బాక(అక్బర్‌పేట భూంపల్లి), డిసెంబర్ 1, ప్రభాతవార్త:** నవంబర్ నెలలో రావల్సిన ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాతూరి వెంకటస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ వీరేశ్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో రావాల్సిన ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు అందించాలని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వెంటనే లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి నెల 10 లోపే అబ్దిదారులకు అందించిందన్నారు. ఆసరా పింఛన్ లబ్ధిదారులకు నవంబర్, డిసెంబర్ రెండు నెలల ఫించన్లను 10 తారీకులోపు అందించి న్యాయం చేయాలని కోరారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆసరా పింఛన్ లబ్ధిదారులతో కలసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరందా రవిందర్ రెడ్డి, కోనాపురం బాలు యాదవ్, అబిద్, మమ్ము గౌడ్, గాజుల రమేష్, షేర్‌పల్లి స్వామి, సతీష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.


తహాశీల్దార్‌కి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

## ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేయాలి

**బిజెపి నాయకుల డిమాండ్**

**నర్సాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత హస్తం ఉన్నందున ఆమె వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్ నుండి వంద కోట్ల రూపాయిలు డిల్లీ మంత్రులకు, ఎక్సైజ్ పాలీసిని తయారు చేయడానికి ఆంధ్ర నుండి ఒకరు తెలంగాణ నుండి కవిత లిక్కర్ స్కాం లో వారి అనచరుల హస్తం ఉన్నట్లు తేలింది. ఈడి దర్యాప్తులో కవిత పేరు బయట పడిందన్నారు. ఈమేరకు తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేల ఈ స్కాంలో ఒడికట్టారని వారు మండిపడ్డారు ఈమేరకు కల్వకుంట కవిత వెంటనే తమ ఎమ్మెల్సీ పదవికి రాజినాయా చేయాలని వారు ముక్తకంఠంతో డమాండ్ చేవారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గోడ రాజెందర్, బుచ్చేష్‌యాదవ్, రాంరెడ్డి, చిన్నరమేష్‌గౌడ్, రింగుల ప్రసాద్, నీరుడి చంద్రయ్య ఎరుకలి యాదగిరి, గుండం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన తప్పనిసరి

**మెదక్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నశంకరంపేటలో వైద్య సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ వ్యాది ఎలా వ్యాప్తి చెందుతుందో తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు సుప్రియ, ఫార్మసిస్టు రాజేస్, ల్యాబ్ టెక్నిషియన్ డెవిడ్, ఎఎన్ఎమ్‌లు నాగలక్ష్మీ, మాదవి, ఆశాలు, శిరిష, నందిని, కుమారి, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.


ఎయిడ్స్ వ్యాదిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న స్థానిక వైద్య సిబ్బంది

# జర్నలిస్టును దూషించిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలి

**-పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టుల ఫిర్యాదు**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

జర్నలిస్టును దూషించిన కాంగ్రెస్ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు మెదక్ పట్టణ సీఐ మధును కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూముల సమస్య పరిష్కరించాలని కాంగ్రెస్ నిరసన చేపబడితే, ఆ కార్యక్రమంలో ఖాళీ కుర్చీలు కనిపించడంతో అట్టర్‌ఫ్లాప్ అనే కథనాన్ని జర్నలిస్టు ప్రచురించడం జరిగిందన్నారు. దీంతో సహనం కోల్పోయి కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి జర్నలిస్టును దూషించడమే కాకుండా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం పట్ల జర్నలిస్టు


కాంగ్రెస్‌నేతపై సీఐకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టులు

సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత దూషణలకు దిగితే కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాలు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ జర్నలిస్టులు పనిచేస్తారే తప్పా వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని వారు స్పష్టం చేశారు. కొందరు జర్నలిస్టులు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని, అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే వార్తలురాస్తున్నారని శ్రీకాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సదరు జర్నలిస్టుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లాఅధ్యక్షులు శంకర్‌దయాల్ చారి, టీయూడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు వికాస్, ఎలక్ట్రా నిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బొందుగుల నాగరాజు, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా నేత సురేందర్‌రెడ్డి, జర్నలిస్టు సంఘాల నేతలు కామాటి కిషన్, వెంకటేష్, వీర్‌కుమార్, సంగమేశ్వర్, రాజగౌడ్, రఘు, కార్తీక్, సఫ్దర్, మహ్మద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## బాల్యవివాహాలు, మహిళల వేధింపులపై అవగాహన

**వెల్దుర్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో మహిళలు, బాలికలపై హింసను అంతంచేయడానికి కార్యాచరణలో భాగంగా గురువారం వెల్దుర్తిలోని ఐకేపీ కార్యాలయంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐకేపీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలైన బాల్య వివాహాలు, పని చేసే చోటు లైంగిక వేధింపులు, స్త్రీలపై జరుగుతున్న హింసలను ఎలా అరికట్టాలో మహిళలకు అవగాహన కల్పించారు. ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్ 181, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ నెంబర్ 14567, పిల్లలకు సమస్యలకు సంబంధించి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, వికలాంగులకు, దివ్యాంగుల హెల్ప్‌లైన్ నెంబర్ 18005728980 కాల్ చేస్తే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి కేంద్రం అధికారిణి సంతోషి, సూపర్‌వైజర్లు శ్రీశైలం, సఖి కేంద్రం అధికారిణి నాగమణి, స్థానిక సర్పంచి భాగ్యమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లు సావిత్రి, గౌసియ, నాగమణి, దేవలత తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌ను సందర్శించిన వెల్ఫేర్ అధికారి కేశవరావు


రికార్డులను తనిఖీ చేస్తున్న బీసీ వెల్ఫేర్ అధికారి కేశవరావు

**వెల్దుర్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రలోని బీసీ హాస్టల్‌ను బీసీ వెల్ఫేర్ అధికారి కేశవరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. హాస్టల్‌లో పరిసరాలు పరిశుభ్రంగాలేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం పిల్లలకు టిఫిన్ తక్కువగా పెట్టవద్దని సూచించారు. సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు విద్యాశాఖ కమిషనరేట్ ఎదుట టిపిటిఎఫ్ ధర్నా

**కొల్చారం, డిసెంబర్1 ప్రభాతవార్త:** కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీ, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీల సమస్యలు పరిష్కరించాలని విద్యాశాఖ కమిషనర్‌కు పలుమార్లు విన్నవించినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాలేదని, అందుకే టీపీటీఎఫ్ సమస్యల పరిష్కారం కోసం మూడంచెల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మొదటి దశగా కేజీబీవీ పాఠశాలల ముందు భోజన విరామ సమయంలో నవంబర్ 15, 16వ తేదీలలో నిరసనలు చేశామని, రెండవ దశగా 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శనలు, ధర్నాలు చేయడం జరిగిందన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయినిల, బోధనేతర సిబ్బంది మౌలిక సమస్యలైన ఉద్యోగ భద్రత, కనీస వేతనం, రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు, ఖాళీల భర్తీ, విద్యార్థినులకు పౌష్టికాహారం, ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు, ఇంటర్ చదివే వారికి యూనిఫారం సరఫరా, పాఠశాల వరకు సరకులు అందించడం తదితర డిమాండ్ల సాధన కోసం తప్పనిసరి పరిస్థితుల్లో డిసెంబర్ 3వ తేదీన పాఠశాల సంచాలకుల కార్యాలయం ముందు టీపీటీఎఫ్ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కేజీబీవీ సిబ్బంది తమ డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్‌కు తరలి రావాలని, ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'మీ కోసం'

**మెదక్ అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతనవ్తా:** ఈ నెల 2వ తేదీన శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఉదయం 10.00 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో పాల్గొననున్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**


పూజలుచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కౌన్సిలర్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని హన్మంతాపూర్ గ్రామంలో శ్రీనల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవతల ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతియజ్ఞాన్ని నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా రెండు రోజుల ఉత్సవాల్లో మొదటి రోజు గణపతి యజ్ఞం, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అగ్నిగుండాలు, రెండవ రోజు బోనాలు రథం తిరుగుట వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు పూజారి హరి ప్రసాద్‌శర్మ బృందంతో వేద మంత్రోచ్ఛరణల మధ్య సాగింది. కాగా ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి నాగేశ్, ఆంజనేయులుగౌడ్, గ్రామ నాయకులు నల్ల సంజీవ్, ఆంజనేయులు, రమేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు మద్దతుపై సంతకాల సేకరణ

**నర్సాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు అల్మురి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని కళాశాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు చార్ల మణిదీప్ అధ్వర్యంలో నర్సాపూర్‌లోని అన్నికళాశాలల విద్యార్థులకు బారత్ జోడో యాత్ర పై అవగాహన కల్గించి జోడో యాత్ర మద్దతుకు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ భారత్ జోడో ముఖ్య ఉద్దేశం విద్యార్థులు, రైతుల భవిష్యత్తు కోసం ప్రజలందరిని ఏకం చేయాలన్న ఉద్దేశ్యంతో రాహుల్ గాంధీ బారత్ జోడో యాత్రను నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఈ మేరకు కళాశాలలోని విధ్యార్థులచే సంతకాలు చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు చార్ల మణిదీప్ తో పాటు ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.


సంతకాల సేకరణ చేయిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు



శిక్షణ అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు

## కష్టపడి గొప్ప పేరును సంపాదించుకోవాలి

**ఎమ్మెల్యే రఘునందన్ రావు**

**దుబ్బాక, డిసెంబర్ 1, ప్రభాత వార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ పిజికల్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు కష్టపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు ఆకాంక్షించారు. దుబ్బాక పట్టణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఫిజికల్ ట్రైనింగ్ పొందుతున్న శిబిరాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గురువారం సందర్శిం చారు. శిక్షణలో ఉన్న అభ్యర్థుల అవసరాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో ఉన్న అభ్యర్థులు చెప్పిన సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తన స్వంత ఖర్చులతో నేటి నుండి అభ్యర్థులందరికి పౌష్టికాహారం అందజేస్తానన్నా రు. బిజెపి నాయకులు దూలం వెంకట్ గౌడ్, ఎస్.ఎన్ చారి, రమేష్ రెడ్డి, సుంకు ప్రవీణ్, బాను ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు సమయానికి బస్సులు నడిపించాలి



రోడ్లపై బైఠాయించిన విద్యార్థులు

**దుబ్బాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** దుబ్బాక మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో విద్యార్థులకు సమయానికి బస్సులు నడపాలని ఎస్ఎ ఫ్ఐ ఆధ్వర్యంలో దుబ్బాక, కామారెడ్డి ప్రధాన రాహదారిపై విద్యార్థులు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాధిక్ మాట్లాడుతూ కొత్తపల్లి నుండి దుబ్బాక వరకు బస్సులు పాఠశాలల సమయానికి రాక పోవడంతో పాఠశాలకు కళాశాలలకు ప్రతిరోజు అలస్యం అవుతుందన్నారు. సరైన సమయానికి తరగతి గదులోకి పోకపోవడంతో పాఠ్యంశాన్ని వినలేక పోతున్నమని అవేదన వ్యక్తం చేశారు. బస్సులను సరైన సమయంలో నడపాలని దుబ్బాక డిపో మ్యానేజర్‌కి ఎన్ని సార్లు వినతులు తెలిపిన పట్టించుకో వాడం లేదన్నారు. ఉన్నతాధికారు స్పందించి బస్సు సంఖ్యను పెంచా లని, సరైన సమయంలో బస్సులు నడిపి విద్యార్థుల భవిష్యత్తును కాపాడలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

### ఆకట్టుకుంటున్న వైజ్ఞానికి ప్రదర్శనలు



వైజ్ఞానికి ప్రదర శనను ప్రారంభిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల అవరణ డాక్టర్ అబ్దుల్ కలాం ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించ తలపె ట్టిన 50 రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక-ఇన్ స్పైర్ జిల్లా స్థాయి ప్రదర్శన 2022 చూపరులను ఎంతగానో అకట్టుకుంటున్నాయి. జిల్లాలోని సుమారు 320 పాఠశాలల నుంచి వైజ్ఞానిక ప్రదర్శనలో 178 ఇన్ స్పైర్, 160 సైన్స్‌లో వివిధ రంగాల్లో మొత్తం 344 ప్రదర్శనలు 25 గదుల్లో ప్రదర్శిస్తున్నారు. ఇన్ స్పైర్ పదర్శనలకు 16 గదులు, సైన్స్ పేర్ ప్రదర్శనలకు 9 గదులను కేటాయించారు. బాల మేధావులు వివిధ రంగాలలో ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో అకట్టుకుంటున్నాయి. వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి సిద్దిపేట పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి నోరు అదపులో పెట్టుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మిరుదొడ్డి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ఎనిమిది యేండ్లుగా దుబ్బాక నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి ఇప్పుడు ఏదో అంతా తానే చేస్తున్నట్లు ఎంపి ప్రభాకర్‌రెడ్డి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని బిజెపి నాయకులు మల్లన్నగారి భిక్షపతి, మొగుళ్ల మల్లేశం, తోకల శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, తోట భూపాల్‌రెడ్డి, లింగాల సదానందరెడ్డిలు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ దుబా ్రక ఎమ్మెల్యే రఘునందన్‌రావును9 విమర్శించే ముందు నీకు చిత్తశుద్ధి ఉంటే దుబ్బాకకు నీ ఎంపి నిధుల నుంచి ఎన్ని నిధులు ఖర్చు పెట్టిరో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అరోపణలు, విమర్శలు చేసే ముందు ఎంపి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే గా రఘునందన్‌రావు గెలిచిన తర్వాతనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కూడవెల్లి దేవాలయానికి కేంద్ర నిధులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఒప్పించి మంజూరు చేయించారని గుర్తు చేశారు. మెదక్ నుంచి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి కేంద్ర నిధులతో చేపట్టడం జరుగు తుందన్నారు. చేగుంట వద్ద నిర్మించే బ్రిడ్జి పనులకు కేంద్రమే నిధులు కేటాయించిందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**దుబ్బాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధితో ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధికి అప్లై చేసుకుని లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, దూలం వెంకట్ గౌడ్, ఎస్.ఎన్ చారి, షాదుల్ల స్వామి, రమేష్ రెడ్డి, సుంకు ప్రవీణ్, బాచి తదితరులు ఉన్నారు.

### ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వివాదంలో విజయం సాధించిన కల్కి ఫ్యాషన్స్

సుప్రసిద్ధ లగ్జరీ ఎథ్నిక్ వేర్‌బ్రాండ్ కల్కిఫ్యాషన్ తమట్రేడ్ మార్క్‌లను అక్రమంగా వినియోగిస్తుందంటూ సూరత్‌కు చెందిన కల్కి ట్రెండ్జ్‌పై బాంబే హైకోర్టులో దాఖలు చేసిన దావాలో విజయం సాధించింది. వినోద, ఫ్యాషన్ ప్రపంచంలో గత 15 సంవత్సరాలుగా కార్య కలాపా లను కల్కి ఫ్యాషన్ నిర్వహిస్తూ అభిమానుల నడు మ ఖ్యాతి గడిం చింది. సూరత్ చెందిన కల్కిట్రెండ్జ్ తమ బ్రాండ్ నేమ్ మాత్రమే కాపీ చేయడం కాకుండా అదే పేరుతో మార్కెటింగ్ విక్రయాలను జరుపు తుందని గుర్తించి చట్టపరమైన చర్యల కోసం కల్కిఫ్యాషన్స్ కోర్టును ఆశ్రయించింది.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

## రాష్టంలో నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రమేష్**

**మర్కుక్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు రమేష్‌గుప్త డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్టం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరుపలేదని ఆరోపించారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లిస్తానని హామీ ఇచ్చి నేడు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఎద్దేవ చేశారు. ఉద్యోగ నియా మకాలు చేపడుతున్నట్లు నోటిఫికేషన్లు జారీచేసి దాదాపు సంవత్సరం అవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క ఉద్యోగ నియామకం జరగలేదని, నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు, విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో ప్రైవేట్, హాస్టళ్ళలో ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జారీచేసిన నోటిఫికేషన్లు అమలు చేయాలని కోరారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని ఒక్కో నిరుద్యోగికి రూ.3016 చెల్లించి రాష్టంలో ఏర్పడిన ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి పేర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బాలకృ ష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, మండల కిసాన్‌మోర్చ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షుడు శామ్యూల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు అవసరం : ఎమ్మెల్యే ఈటల

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు అవసరం ఎంతో అవసరం అని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు అన్నారు. గురువారం రోజున సబ్‌కోర్టు మంజూరు కోసం న్యాయవాదులు చేస్తున్న రీలే నిరాహార దీక్ష శిభిరాన్ని సందర్శించిన ఆయన న్యాయవాదుల సమ్మేకు సంఫీ భావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు ఎం తగానో అవసరం ఉందని ప్రస్తుతం ఉన్న సబ్‌కోర్టు హుస్నాబాద్‌కు 40కిలోమీటర్ల దూరంలో ఉందని, ఇక్కడే ఉంటే కక్షిదారులకు న్యాయ సేవలు సులభంగా అందు తాయన్నారు. ఈ సబ్‌కోర్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాలన్నారు. అవసరం లేని వేములవాడ, గజ్వేల్‌లలో సబ్‌కోర్టులు ఏర్పాటు చేస్తున్నారని, కేసుల సంఖ్య ఎక్కువ ఉండి గిరిజనులు ఎక్కువ హుస్నాబాద్‌లో కోర్టు ఏర్పాటుకు ప్రభు త్వం ఎందుకు వివక్ష చూపిస్తోందని ప్రశ్నించారు. మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు గుత్తికొండ విద్యాసాగర్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, జనగామ వేణుగోపాల్‌రావు, అక్కు శ్రీనివాస్, గుగులోతు రాజునాయక్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లేశం, కార్యదర్శి ఒగ్గోజు సదానందం, వైస్ ప్రెసిడెంట్ కన్నోజు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు మల్లారెడ్డి, చిత్తారి హన్మయ్య, యాళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, బాలకిషన్, యల్లారెడ్డి, జూమ్లా నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

## రాజ్యంగ స్ఫూర్తి పురస్కార అవార్డు గ్రహీతలకు సన్మానం



మహమ్మద్ సుల్తాన ఉమర్, పుట్ట రాజులను సన్మానిస్తున్న దృశ్యం

**రాయపోల్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** 73వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరిం చుకొని దిశా సేవా సంస్థ, బహుజన గళం పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్తలకు, సామాజిక సేవకులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం-2022 అవార్డులు అందజేశారు. అందులో భాగంగానే సామాజిక సేవకురాలు ఇందుప్రియల్ అంగన్‌వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ మరియు రాయపోల్ మండల జర్నలిస్ట్ పుట్ట రాజు లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం-2022 వచ్చిన సందర్బంగా రాయపోల్ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ పర్వేజ్ వారిని ఘనంగా సన్మానించారు

## సిఎం సహాయనిధితో నిరుపేద ప్రజలకు మేలు

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి**



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** సిఎం సహాయనిధితో నిరుపేద ప్రజలకు మేలు కలుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి అన్నారు. మండల పరిధి లోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన మన్నె వెంకటేశంకు 28 వేలు, వీరారెడ్డిపల్లి గ్రామా నికి చెందిన శ్రీశైలం కు 11 వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా గురువారం స్థానిక సర్పంచ్‌లు, నాయకులతో కలిసి వారికి అందజేసారు. కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, నాయకులు మల్లేశం, రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గుమ్మడి లింగం, ఉప్పరి రాజు, పంగా స్వామి, టీఆర్ఎస్ వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు పెయింటర్ రవి, గుమ్మడి యాదగిరి, బోనగిరి స్వామి, శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి, రవి, స్వామి, మల్లేశం, మల్లయ్య, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## శాసనమండలిలో సబ్‌కోర్టు విషయం ప్రస్తావిస్తా

**-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** శాసన మండలి సమావేశాల్లో హుస్నాబాద్ సబ్‌కోర్టు విషయం ప్రస్థావిస్తానని ఎమ్మెల్సి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయ వాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిభిరాన్ని సందర్శించిన ఆయన వారి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌కోర్టు ఏర్పాటు చేయా లని తనవంతుగా రేపే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విన్నవిస్తానన్నారు. అవసరమైతే సబ్‌కోర్టు ఏర్పాటు కోసం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో ప్రత్యక్షంగా మాట్లాడతానన్నారు. టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి చిత్తారి రవిందర్, పార్టీ హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, వెన్న రాజు, బురుగు కిష్టస్వామి పాల్గొన్నారు.

## మహిళలు హక్కులను తెలుసుకోవాలి

**-భూమిక ఉమెన్స్ కలెక్టీవ్ డైరెక్టర్ ప్రశాంతి**

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** ప్రతీ మహిళ తమ హక్కులను తెలుసుకోవాలని భూమిక ఉమెన్స్ కలెక్టీవ్ డైరెక్టర్ ప్రశాంతి అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో భూమిక ఉమెన్స్ కలెక్టీవ్ హైదారాబాద్ సహ కారంతో స్త్రీ హింస వ్యతిరేక పక్షోత్స వాల సందర్బంగా మండల స్థాయిలో మహిళా మేళా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రశాంతి మాట్లాడుతూ మహిళల హక్కులు, భద్రత విషయాలపై గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మహిళలకు, పిల్లలకు హింస జరిగితే వెంటనే స్పందిం చాలని, తమ హక్కుల కోసం పోరాడుతూ సంఘాలుగా, ఫెడరేషన్లుగా, మహాసంఘాలుగా, హిం సను అరికట్టడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో షీటీమ్ ఆఫీసర్ రజిత, ఫెడరేషన్ అధ్యక్షురాలు శేషమ్మ, భూమిక ప్రతినిధులు వాసవి, భాగ్యతో పాటు ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.



రైతులకు పిఎం కిసాన్ ఈకెవైసిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రైతులు పిఎం కిసాన్‌కు ఈకెవైసి చేసుకోవాలి

**-ఏఓ నాగేందర్‌రెడ్డి**

**మర్కుక్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు పిఎం కిసాన్ డబ్బులు పొందడానికి తప్పనిసరి ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వర్ధరా జ్‌పూర్, చేబర్తి, మర్కుక్, ఎర్రవల్లి గ్రామాల్లో గురువారం పిఎం కిసాన్ ఈకెవైసి చేసు కునేందుకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లోపు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులు అందరూ పిఎం కిసాన్ లబ్ధి పొందాలంటే ఈకెవైసి తప్పనిసరి చేయించుకోవాలని, లేనియెడల లబ్ధి పొందలేరని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలో ఆయిల్‌ఫామ్ సాగుచేసిన రైతులు లబ్ధి పొందుతున్నారని, మిగతా రైతులు సైతం ఆయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగుకు 90 శాతం రాయితీపై డ్రిప్, మొక్కలు అందిస్తుందన్నారు. 4 సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి ఆదాయం పొందవచ్చని అన్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు అశ్విని, రజినికాంత్, వరుణ్‌వ ర్మ, రైతులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



సన్మానం చేస్తున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా టిటిడబ్యూజెఎ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మాలోతు శ్రీనివాస్‌నాయక్, భూక్య తిరుపతినాయక్‌లు ఇటీవల ఎన్నికకాగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు గురువారం రోజున నూతన అధ్యక్ష కార్యదర్శులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా సాంబరాజు మాట్లాడుతూ టిటిడబ్యూజెఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అక్కన్నపేట మండలానికి చెందిన వారు కావడం సంతష కరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కేశనాయక్‌తండా సర్పంచ్ రవిందర్, ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు కిషన్‌నాయక్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భూక్య తిరుపతినాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుం దని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ కార్య వర్గంతో వ్యవసాయాధికారులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రా వు సహకారంతో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించారని పేర్కొన్నా రు. రైతుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతనంగా నియామకమైన ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డితో పాటు 25 మంది డైరెక్టర్లను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాలునాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏట నాగరాజు, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరు

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరు సాగిస్తుందని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై దుష్టి సారించి, నిరంతరం నిరుపేదలకు న్యాయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు గొంతెత్తి నినదించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసేంత వరకు పోరాటం సాగించాలని, గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుల నిర్మాణం సిపిఐ పార్టీ పోరాట ఫలితమే అని ఈ ప్రాజెక్టులు పూర్తి చేసే వరకు కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సిద్దంకావాలన్నారు. ఈ నెల 8నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గట్టేందుకు కాంమ్రేడ్లు కదంతొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ హన్మకొండ, కరీంనగర్ జిల్లా కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, శ్రీనివాస్, అందె స్వామి, అశోక్, కొయ్యడ సృజన్, మారుపాక అనిల్, సత్యనారాయణ, ఎడల వనేష్, కనుకుంట్ల శంకర్, లక్ష్మన్, బాబుతో పాటు అయా మండ లాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల చెంతకే కార్పోరేట్ వైద్యం

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**గజ్వేల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** పేద ప్రజల చెంతకు కార్పోరేట్ వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన శనిగారి మరియమ్మ, పాల స్వామిలకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేయడం జరిగిందన్నారు. సిఎం సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భరోసా అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు కొత్తపల్లి రామాగౌడ్, వార్డు సభ్యులు ఎర్ర ఎల్లయ్య, చాకలి శ్రీను పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌస్, మాస్క్‌ల పంపిణీ

**గజ్వేల్, డిసెంబర్ 1 (ప్రభాతవార్త):** స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రత లేనిదే రక్షణ లేదని, ప్రతి ఒక్కరు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. సఫాయి కార్మికులకు ఆప్రాన్స్, గ్లౌస్, మాస్క్, రెండు రకాల సబ్బులు, కొబ్బరి నూనె, హాండ్‌వాష్‌లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఇందిరాపార్కు చౌరస్తా వరకు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయు వాహనాల ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణి, బొగ్గుల చందు, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, టిఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.



షార్ట్ సర్యూట్‌తో ఇల్లు దగ్ధమవుతున్న దృశ్యం

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**చిన్నకోడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లా రం గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన గురు వారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన కేతిరెడ్డి లక్ష్మీ స్వగృహంలో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఇంట్లో ఉన్న రెండు సిలిండర్లు మంటలు చెలరేగడంతో పేలిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, ప్రజాప్రతిని ధులు రెవెన్యూ అధికారులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో హుటా హుటిన అగ్నిమాపక సిబ్బం ది సంఘటన స్థలానికి చేరుకొని చెలరేగిన మంటలను అరిపా రు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదవశాత్తు కాలి బూడిద అయిన ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సర్పంచ్ సుంచు జ్యోతిఅంజనేయులు, ఉప సర్ప ంచ్ హరీష్, గ్రామస్తులు కోరుతున్నారు.

### కమిషనర్ అనిల్‌కుమార్‌కు అహ్వాన పత్రిక అందజేత

**కొమురవెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 18న జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ దేవాలయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ, ప్రధాన అర్చకులు గురువారం హైదారాబాద్‌లో అయనను కలిసి అహ్వాన పత్రికను అందజేశారు.

## ఎయిడ్స్ అవగాహన సదస్సు

**చిన్నకోడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ అదర్శ పాఠశాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్స వం పురస్కరించకొని గురువారం విద్యార్థులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ ఇంగ్లీష్ అక్షరా లతో పాటు ఎయిడ్స్ సింబల్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్ర మంలో హెచ్ఎం పద్మలత, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, స్నేహలత, సంజీవ్‌తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం

**కొండపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని వైస్ ఎంపిపి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మా రెడ్డిపల్లికి చెందిన నర్సింహ్మారెడ్డికి రూ.60 వేలు, లకుడారం గ్రామా నికి చెందిన లస్కర్ శ్రీనివాస్‌కు రూ. 25 వేలు, రాంపూర్ గ్రామానికి చెందిన కుకునూర్‌పల్లి సాయికుమార్‌కు రూ. 19500, తిమ్మారె డ్డిపల్లికి చెందిన కనకవ్వకు రూ. 60 వేలు, తపాస్‌పల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు రూ. 60 వేలు, రాంపూర్ గ్రామానికి చెందిన వినేష్‌కు రూ.37,500ల చొప్పున మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కులను గురువారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మం త్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో సి ఎం సహాయ నిధి చెక్కులు మంజూరు వచ్చాయన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుం దన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పురపాలికగా దుబ్బాక పట్టణాన్ని తీర్చిదిద్దుకుందాం : మున్సిపల్ చైర్ పర్సన్



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్ పర్సన్ వనిత

**దుబ్బాక, డిసెంబర్ 1, ప్రభాత వార్త:** దుబ్బాక పురపాలికను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన పురపాలికగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో 12 అంశాలను ఎజెండాలో పొందుపర్చగా కేవలం 3 అంశాలు మా త్రమే సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. దుబ్బాక పట్టణం లోని దుంపలపల్లికి వెళ్ళే మార్గంలో మున్సిపల్ కార్యాలయం నిర్మిం చేందుకు కేటాయించిన స్థలంలో కోర్టు భవనం నిర్మించేందుకు కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. దుబ్బాకలోని కేసిఆ ర్ స్కూల్ నుండి రెండు పడకల గదుల వరకు వీది దీపాలు ఏర్పా టుకు పట్టణ ప్రగతి నిధుల నుండి రూ. 3 లక్షలు మంజూరికి ఆమో దించారు. దినితో పాటుగా దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మినం చేస్తూ కౌన్సిల్ సభ్యులు తీర్మినాన్ని ఆమోదించుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్, కౌన్సిలర్లు ఉన్నారు.

## ఎయిడ్స్ నివారణ మార్గాలు పాటించాలి

**హుస్నాబాద్, డిసెంబరు1, ప్రభాతవార్త :** ఎయిడ్స్‌కు మందు లేదు నివారణ మార్గాలను పాటించాలని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల విద్యా ర్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ రోగస్తులను అంటరాని వారి గా చూడవద్దని వారికి చేయూత అందించి గౌరవంగా జీవించే అవ కాశం కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రణదీర్‌కుమార్‌తో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

### ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఐసిటిసి కౌన్సిలర్ తిరుపతి అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, జంతుశాస్త్ర విభాగం ఆధ్వ ర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థు లకు ఎయిడ్స్ వ్యాదిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కోమల అధ్యాపక బృధం గ్లోరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రాజయ్య, పద్మ, రాజ్యలక్ష్మి, సుమలత, శ్రీనివాస్, సదానందం, నవీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



మిర్జాపూర్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రగతికి వేటు.. తరతరాలకి చేటు హెచ్‌ఐవి

**న్యాల్‌కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** హెచ్‌ఐవి ప్రగతికి వేటని, తరతరాలకు చేటని న్యాల్‌కల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు గణపతిరావు, నరేందర్ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయా ఆస్పత్రుల ఆధ్వర్యంలో న్యాల్‌కల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లో విద్యార్థులు, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లతో బ్యానర్లు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ అవగాహన, ఆలోచన, ఆచరణలతో హెచ్‌ఐవికి దూరంగా ఉండొచ్చన్నారు. కండోమ్‌తో హెచ్‌ఐవితో యుద్ధం చేయవచ్చన్నారు. హెచ్‌ఐవి అంటువ్యాధి కాదని, హెచ్‌ఐవి సోకిన వారిని ఆదరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మిర్జాపూర్ ఆస్పత్రి బాధ్యులు ఎంపిహెచ్‌ఓ మల్కాపురం మల్లికార్జున్, పిహెచ్‌ఎన్ ఎం శ్యామల, ఎంపిహెచ్‌ఎస్ ఎన్ చండీదేవి, హెల్త్ అసిస్టెంట్ లలిత, న్యాల్‌కల్ ధవాఖాన సిబ్బంది గోపిరాజ్, మాణయ్య, శివకుమార్, ఏఎన్‌ఎంలు కెజిబివి పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలి : సిఐ

**జోగిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు. గురువారం జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్‌క్లబ్ సహకారంతో కళాశాల జంతుశాస్త్ర విభాగం మరియు లియోక్లబ్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి ఎలాంటి మందులు లేనందున నియంత్రణతోనే దాని వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. ఇందుకోసం ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మారుమూల గ్రామల్లో ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అడవిరాజు, లియోక్లబ్ అడ్వయిజర్ డాక్టర్ అనంతరెడ్డి, లైన్స్‌క్లబ్ జోన్ చైర్మెన్ రాంబాబు, లైన్స్‌క్లబ్ జోగిపేట అధ్యక్షులు రామక్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ దయాకర్, లియోక్లబర్ కోఆర్డినేటర్ ఏ.గోపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.పాండరి, శ్రీకాంత్, ప్రీతంనందాలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఓగా సురేష్ బాధ్యతల స్వీకరణ

**న్యాల్‌కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ)గా సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం నుంచి మండలానికి బదిలీపై వచ్చిన సురేష్ ఇంచార్జి ఎంపిఓ నాగభూషణం నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఎంపిఓగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానని, అందుకు పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు.

## ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి



మాట్లాడుతున్న మదన్‌మోహన్

**నారాయణఖేడ్, డిసెంబర్ 1ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టర్‌ను వెంటనే రద్దుచేయాలని కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ స్టేట్ చైర్మన్ మదన్‌మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంస్థల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దారం శంకర్, హనుమండ్లు, బాణాపురం రాజు, రాంచందర్, కృష్ణ, జ్ఞానేశ్వర్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్, అల్లాబక్ష్, సాయిలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ రవికుమార్



పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవికుమార్

**జోగిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవికుమార్ అన్నారు. గురువారం జోగిపేటలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛసర్వేక్షణ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరై చెత్తా చెదారాన్ని రోడ్లపైన, ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని సూచించారు. ముఖ్యంగా రోడ్లపై వేయకుండా చెత్తకుండీలలో వేయాలన్నారు. కార్యక్రమంలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని మరుగుదొడ్లు, టాయిలెట్లు పరిశీలించారు.

## గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**జహీరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని హోతి(కె) గ్రామంలోని గురుకుల పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ హాజరై పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యాయమూర్తి సూరి క్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైందని, చెడుకు దూరంగా, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తోటివారితోపాటు గురువులు, పెద్దల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పేర్కొన్నారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే 1098, 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్‌యాక్ట్, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టం, న్యాయంపై ఏ సమాచారం తెలుసుకోవాలన్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటి కార్యాలయం తలుపు తట్టాలని సూచించారు. కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ కార్యదర్శి సంతోష్‌కుమార్ సాగర్, న్యాయవాది మాణెన్న, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న న్యాయమూర్తి సూరి క్రిష్ణ

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో అరుణాకుమారికి ద్వితీయ స్థానం

## మహిళా కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని(పోలీస్ ఫ్లాగ్ డే) పురస్కరించుకుని నిర్వహించి వ్యాస రచన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన మహిళా కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ రమణకుమార్ గురువారం ఘనంగా సత్కరించి అభినందించారు. పోలీస్ ఫ్లాగ్‌డేను పురస్కరించుకుని పౌరుల నుంచి గౌరవం, ఆదరణకు పోలీసులు ఎం చేయాలి అనే అంశంపై రాష్ట్రస్థాయిలో పోటీల్లో జిల్లాలోని సదాశివపేట పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ (డబ్లుపిసి-2399) అరుణాకుమారి ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకుంది. గురువారం అరుణాకుమారిని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ప్రశంసా పత్రం అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ 2019, 2020, 2021 సంవత్సరాల్లో మూడు మార్లు అరుణాకుమారి వ్యాస రచన పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతమ స్థానంలో నిలిచి డిజిపి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నట్లు గుర్తు చేశారు. వరుసగా నాల్గవసారి సైతం అరుణాకుమారి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో వరుసగా 4 పర్యాయాలు విజేతగా నిల్వడం జిల్లాకే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఎఆర్డీఎస్పి జనార్ధన్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ మహేష్‌గౌడ్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్‌జలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళా కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎస్పీ



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**హత్నూర, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ బిఎన్‌రెడ్డి గార్డెన్‌లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి హాజరై బూత్ అధ్యక్షులు, మండల పదాధికారులకు దిశ నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ పార్టీని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పూర్తిస్థాయిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన పూర్తిస్థాయిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రజలు కల్వకుంట్ల పాలనలో విసిగి వేసారి పోయారని తెరాస పార్టీ నాయకులు హత్నూర మండలం నుండి బిజెపి చేరడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీర్‌రెడ్డి, అబ్దుల్ వహిద్, ఓబీసీ మోర్చా సంగారెడ్డి అధ్యక్షులు బిట్ల మహేష్, నర్సాపూర్ బిజెవైయం కన్వీనర్ నిఖిల్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శులు శంకర్, కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శులు నవిన్, హన్మంత్ మండల నాయకులు శ్రీశైలం, కొలని రవి, ప్రవీణ్ గౌడ్, కుమార్, చంద్ర గౌడ్, రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎలా గుర్తించాలి : సిడిపిఓ చంద్రకళ



అన్నారంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిడిపిఓ చంద్రకళ

**గుమ్మడిదల, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అన్నారం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి, చిన్న పిల్లల ఎదుగుదలను ఎలా గుర్తించాలో సూచనలు, సలహాలను టీచర్లకు సిడిపిఓ చంద్రకళ గురువారం తెలియజేశారు. కార్యక్రమంలో అజీమ్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్ కవిత, టీచర్లు ఫాతీమా, భూలక్ష్మి, నాగేశ్వరి, సుజాత, స్వరూప, ప్రమీల, ఆయమ్మ, బుజ్జమ్మ, సునీత పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే దేశభక్తి, క్రమశిక్షణగల పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్‌కార్ప్స్ (ఎన్‌సిసి) కీలక పాత్ర పోషిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్‌సిసిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి విద్యార్థికి అవసరం అన్నారు. ఉన్నతపాఠశాల, కళాశాల, డిగ్రీస్థాయిలో ఎన్‌సిసిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు భారత సైన్యంలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. తెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూర్తిస్థాయిలో ఈ ఎన్‌సిసి యూనిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎన్‌సిసి అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చేర్యాల రాములు

## ప్రతి బిజెపి కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేయాలి

**కొండాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో గురువారం మండల కార్యవర్గ సమావేశ నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ప్రవీణ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ చేర్యాల రాములు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతి, భూకబ్జా, కమిషన్లు, స్కాంలలో మునిగిపోయి, పాలనను గాలికి వదిలేశారన్నారు. ప్రజలంటే కేవలం ఉప ఎన్నికలలో మాత్రమే కనిపిస్తుంద్రు అన్నారు. తెలంగాణలో ప్రతి పౌరుడు బిజెపి ప్రభుత్వం రావాలి అని కోరుకుంటున్నారు. అదుకోసం ప్రతి బూత్‌స్థాయిలలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏళ్లయ్య, జిల్లా బిజెపి ఉప అధ్యక్షులు సందీప్ గౌడ్, బిజెవైఎం అధికార ప్రతినిధి మహేష్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, వివిధ మోర్చల అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంఛార్జీలు, మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి భారీ విరాళం



ఎల్లమ్మ దేవాలయానికి విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

**గుమ్మడిదల, డిసెంబర్ 1,ప్రభాతవార్త:** మండలంలోని కానుకుంట గ్రామంలో కొలువుదీరిన శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ఫ్లోరింగ్ నిమిత్తం ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామదేవతల మందిరాల నిర్మాణ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, విశాల్ గౌడ్, రవీందర్ గౌడ్, సందీప్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుర్మ సంఘం మండల కార్యవర్గం

**పుల్కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పుల్కల్ మండల నూతన కుర్మ సంఘం, యువజన కుర్మ సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుర్మ సంఘం మండల అధ్యక్షులు పెద్దగొల్ల సుభాస్ ఒక ప్రటనలో పేర్కొన్నారు. కుర్మ సంఘం మండల అధ్యక్షులుగా పడమటి రమేష్, ముదిమాణిక్యం, ఉపాధ్యక్షులుగా చిట్కుల్ రాజు(మిన్‌పూర్), కల్లపల్లి రాములు(పుల్కల్), ప్రధాన కార్యదర్శిగా ఎ.దస్తయ్య(సింగూరు), కోశాధికారిగా చెంద్రయ్య(గోంగ్లుర్), కార్యదర్శులుగా సంగమేశ్వర్(మంతూర్), బాండారి మల్లేశం(పోచారం), కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ నర్సింలు(మిన్‌పూర్), శ్రీశైలం(ఇసోజీపేట), మిన్నూర్ మల్లేశం (ఇటిక్యాల), జి.సత్యనారాయణ(బస్వా పూర్), పడమటి యాదయ్య (ముదిమాణిక్యం), ఛత్రి బ్యాతాలు (ముదిమాణిక్యం)లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## గంగాయిపల్లి గ్రామ పంచాయతీకి ఎల్ఈడీ బల్బులు అందజేత

**శివ్వంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి సొంత డబ్బులు 13 వేల రూపాయలు వెచ్చించి ఎల్ఈడీ బల్బులతో పాటు అదే గ్రామానికి చెందిన యువజన సంఘానికి వాలీబాల్ కిట్స్‌ను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మహేష్‌గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలను అన్నివిధాలుగా ఆదుకుంటానన్నారు.

**గాయత్రి మహా యజ్ఞానికి రావాలని మహేష్‌గుప్తకు ఆహ్వానం..**

నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న గాయత్రి మహా యజ్ఞానికి హాజరు కావాలని జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ శాస్త్రుల మధుశ్రీ శర్మ గురువారం శివ్వంపేటలో మహేష్‌గుప్తను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన మహేష్‌గుప్త తప్పకుండా వస్తానని, అప్పటికప్పుడే యజ్ఞానికి రూ. 51 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మావెంకటేష్, టీఆర్ఎస్ మండల యూత్‌అధ్యక్షులు తాటి పవన్‌కుమాంగుప్త, నాయకులు ముద్దగల్ల రాజు, షేక్ అలీ, ఖదీర్, గౌరీశంకర్, అశోక్, యూత్ సభ్యులు చంద్రశేఖర్, బాలరాజు, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఆడపడుచులకు చీరలు పంపిణీ

**శివ్వంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త, దివంగత పులిమామిడి మల్లేశంగుప్త ద్వితీయ వర్థంతిని పురస్కరించుకొని ఆయన కుమారులు, మాజీ సర్పంచి పులిమామిడి స్రవంతి నవీన్ కుమార్‌గుప్త ఆధ్వర్యంలో స్థానిక ఆడపడుచులకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు హాజరై చీరలను స్వీకరించి స్వర్గీయ మల్లేశంగుప్త మంచితనాన్ని స్మరించుకొని ఆయన కుటుంబాన్ని కొనియాడారు. కార్యక్రమంలో భాస్కర్‌గుప్త, మాజీ ఉప సర్పంచి బిస్కుందు అంజయ్య, కొడకంచి రవీందర్‌గౌడ్, వారాల గణేష్, డాక్టర్ రమేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, వజ్జ నాగేష్, సరిగారి నారాయణ పాల్గొన్నారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), డిసెంబరు 1, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు మాసాలకు ఒకమారు నిర్వహించే మండల సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా నిర్వహించారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి అధ్యక్షతన మండల సభను నిర్వహించారు. సభకు అయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడంతో సభ చప్పగా కొనసాగింది. సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దగా హాజరుకాకపోవడంతో సమస్యలను సభలో ప్రస్తావించకుండానే తూతూ మంత్రంగా సభను ముగించారు. మండల సభ తూతూ మంత్రంగా ముగిసినట్లు తెలుసుకున్న మండల ప్రజలు సభకు హాజరు కాని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలనెల జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రజలకు సేవలు చేస్తామని ఎన్నికైన ప్రజాప్రతినిధులు సభలకు హాజరు కాకుంటే ఎలా గని, గైర్హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్‌చేస్తున్నారు.

మండలంలోని ఆయా గ్రామా ల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రజలు కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు హసీనా బేగం, ఎంపిడిఓ మహేష్, సత్వార్ సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పలు శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంక గుండారెడ్డి

## దత్తాత్రేయ ఆలయానికి భక్తుల పాదయాత్ర

**సంగారెడ్డి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు నుంచి హత్నూర మండలంలోని మాదారం గ్రామంలోని శ్రీదత్తాత్రేయ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో భగవనామస్మరణ చేస్తూ పాదయాత్రగా తరలివెళ్లారు. మాదారంలో శ్రీదత్తస్వామి జాతర ఉత్సవాలు వారం రోజుల పాటు కొనసాగనున్నట్లు పాదయాత్ర నిర్వాహకులు గాండ్ల శ్రీనివాస్, బుజ్జనుల మాణిక్‌రెడ్డి, కటకం సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. జాతర ఉత్సవాల్లో గ్రామస్థులు పాల్గొని దత్తస్వామి ఆశీస్సులు పొందేందుకు పాదయాత్రగా తరలివెళ్లడం ఆనవాయితీగా వస్తోందని వారు పేర్కొన్నారు. చౌటకూరులోని కాశీ అన్నపూర్ణ, విఠలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.

## లాల్‌సింగ్ తండాలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**పుల్కల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని లాల్‌సింగ్ తండాలో గురువారం ముగ్గురికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు పుల్కల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ముగ్గురు లబ్దిదారులకు చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నాయకులు దినేష్‌నాయక్, లాల్‌సింగ్ నాయక్ తండా టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఈశ్వర్‌నాయక్ ఉన్నారు.

## రేపు కెజిబివి సమస్యల పరిష్కారానికి ఛలో డిఎస్ఇ

### -టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

**మనూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 3వ తారీఖున మూడవ దశ నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం శ్రీనివాస్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కెజిబివి పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నవంబరు 15, 16 తేదీల్లో మొదటి విడత, నవంబరు 26న రెండవదశ నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెండుదశలుగా నిరసన వ్యక్తం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకు మూడవ దశలో భాగంగా టిఎస్ డిఎస్ఇ వద్ద నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరసన కార్యక్రమానికి కెజిబివి ఉద్యోగులు, టిపిటిఎఫ్ శ్రేణులు హాజరై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కళ్లు తెరిచేలా చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుముల రాంచందర్‌రావు, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## టీచర్లకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి




మాట్లాడుతున్న టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) సంగారెడ్డి మండల మహాసభ గురువారం బాలిక ప్రైమరీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేత చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, మన ఊరు-మన బడి కార్యక్రమం అటకెక్కిందని, ప్రారంభమైన పనులు, వెంటనే పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే టీచర్లకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు ఎన్.జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఎం విజయానంద్, నాయకులు విజయలక్ష్మి, మధురవేణి, అన్నపూర్ణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను రద్దు చేయాలి




మాట్లాడుతున్న టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి శివశంకర్

**హత్నూర, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** వసతులు కల్పించకుండా, పర్యవేక్షణ అధికారులను నియమించకుండా, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించడకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పనితీరును పరిశీలించడానికి ప్రత్యేక అకాడమిక్ టాస్క్ ఫోర్సులను నియమించడాన్ని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పి శ్రీనివాసరావు ఖండించారు. టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి శివశంకర్ అధ్యక్షతన స్థానిక దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలలో జరిగిన టిఎస్‌యుటిఎఫ్ మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ ముందుగా పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని, నియామకం ఆలస్యం అయినచో విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అరుణశ్రీ, బోర్పట్ల కాంపెక్స్ ప్రధానోపాధ్యాయులు హైమావతి, దౌల్తాబాద్ పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి, మండల నాయకులు గోపాల్, భీమ్రావు, రాజు, నరసింహులు, లీలాకుమారి, కృష్ణకుమారి, మధు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ ప్రముఖులు

**మనూర్, డిసెంబరు 1,ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోలెపల్లి రాంరెడ్డి ప్రథమ వర్ధంతిలో కాంగ్రెస్ ఐటి సెల్ చైర్మన్ మదన్‌మోహన్, టిపిసిసి సభ్యులు పట్లోళ సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. రాంరెడ్డికి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు జగదీశ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు మనోధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు స్వామిదాస్, నాయకులు శ్రీకాంత్, అమృత్, ప్రదీప్, అశోక్, నర్సింలు, విఠల్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



రాంరెడ్డికి నివాళులర్పిస్తున్న మదన్ మోహన్, తదితరులు

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



గుర్తుతెలియని మహిళ మృతదేహం

**కంది, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ శవాన్ని బుధవారం రాత్రి కనుకొన్నట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ కథనంప్రకారం... మామిడిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి సంగారెడ్డి మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ వివరించారు. మహిళ మృతదేహాన్ని గుర్తించిన వారు రూరల్ పోలీసు ఠాణాను సంప్రదించాలని, 8712646746, 7901148908నంబర్లకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.